కర్నూలు | నంద్యాల
వార్త
11 ఫిబ్రవరి 2026 బుధవారం పేజీలు 4

# శ్రీశైలం వెళ్ళిన శివస్వాములకు కనీస వసతులు కల్పించని ప్రభుత్వం



**ఆలూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**
ఎంతో భక్తిశ్రద్ధలతో 41 రోజులు శివమాల ధరించి నియమ నిష్టలతో ఇరుముడి కట్టుకొని శ్రీభ్రమరాంబిక మల్లికార్జున స్వామిని దర్శించుకునేందుకు శ్రీశైలం వెళ్ళిన స్వాములకు అలాగే శివభక్తులకు కనీస వసతులు కల్పించడంలో పాలకవర్గం, అధికారులు విఫలమయ్యారని ఆలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే బూషినే విరుపాక్షి అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ అతిథి గృహంలో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతు రాష్ట్ర హోంమంత్రి హిందువుల మనోబావాలు కించపరిచే విదంగా మాట్లాడుతు న్నారని, సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇటీవల మాట్లాడుతు శ్రీశైలం శ్రీభ్రమరాంబిక మల్లికార్జునస్వామి వారి ప్రసాదంలో కూడా కల్తీ జరిగిందంటూ అసత్య ప్రచారాలు చేశారన్నారు. శివస్వాములకు శ్రీశైలంలో ఎలాంటి వసతులుగాని త్రాగేందుకు నీరు కూడలేదని వారు ప్రశ్నిస్తే పోలీసులచే లాఠీచార్జ్ చేయించడం దారుణమన్నారు. రా ష్ట్ర ఉప ముఖ్యమంత్రి నోరు తెరిస్తే సనాతన ధర్మం గురించి మాట్లాడుతారు కాని దేవస్థానంలో ఇలా జరుగుతుంటే చోద్యం చూస్తున్నారని, దీనిపై బిజేపి నాయకులు ఏమి మాట్లాడడం లేదని ఎమ్మెల్యే విమర్శించారు. కూటమి ప్రభుత్వం తప్పుల మీద తప్పులు చేస్తున్నదని ప్రజలు అన్ని గమనిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మల్లికార్జున, అరికెర వెంకటేశ్వర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## హంస వాహనంపై..
# పార్వతీ పరమేశ్వరులు..!






**శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి10, ప్రభాతవార్త**
మహాశివరాత్రిని పురస్కరించుకొని నవాహ్నిక దీక్షతో పదకొండు రోజులపాటు నిర్వహింపబడే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు మూడవరోజున శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించ బడ్డాయి. తరువాత యాగశాల యందు శ్రీ చండీ శ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించ బడ్డాయి. అనంతరం లోక కల్యాణం కోసం జపాలు, పారాయణలు చేయబడ్డాయి. అనంతరం మండ పారాధనలు, పంచావరణార్చనలు, జపానుష్ఠానాలు, నిత్యహ వనాలు, రుద్రహోమం కార్యక్రమాలు శాస్త్రం ప్రకారంగా జరిపించబడ్డాయి.

**హంస వాహనంపై పార్వతీ పరమేశ్వరులు :**
ఈ బ్రహ్మోత్సవాలలో నిర్వహించబడే వాహన సేవలలో భాగంగా మంగళవారంనాడు సాయం కాలం శ్రీస్వామి అమ్మవార్లకు హంస వాహనసేవ జరిపించబడింది. ఈ సేవలో శ్రీస్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకార మండపంలో హంస వాహనంపై వేంచేబు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించారు. తదుపరి ఆలయ రాజగోపురం నుండి వెలుపలకు తొడుకోని వచ్చి గంగధర మండపం నుండి ప్రధాన వీధులలో గ్రామోత్సవం నిర్వహించారు. హంస వాహనం పై.. దర్శనమివ్వడంతో భక్తులు శివనామస్మరణంతో కన్నులారా వీక్షించి మురిసిపోయారు. గ్రామోత్స వంలో శ్రీశైలదేవస్థానం ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు పి. రమేష్ నాయుడు, ఈవో యం. శ్రీనివాసరావు దంపతులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు. గ్రామోత్సవంలో నాదస్వరం, కోలా టం, చెక్కభజన, రాజభటులవేషాలు, కేరళ చండీ మేళం, కొమ్ము కొయ్య నృత్యం, ముంబాయ్ డోల్ ధేష్, కాళికా నృత్యం, జానపద పగటి వేషాలు, నందికోలుసేవ, గొరవనృత్యం, తప్పెటచిందు, బీర ప్పడోలు, నందికోలసేవ, తదితర కళారూపాలను గ్రామోత్సవంలో పాల్గొన్నారు.









# ఇంద్రేశ్వరం గ్రామంలో.. తాగునీటి సమస్య..!

: వేసవికాలంలో ముందస్తు చర్యలు చేపట్టడంలో విఫలం
: వారంలో నాలుగు రోజులు మాత్రమే త్రాగునీరు
: చుట్టూ సాగునీటి జలాలు ఉన్నా.. గుక్కెడు మంచినీరు కరువాయే



**వేసవికాలంలో గ్రామీణ ప్రాంతాల ప్రజలకు తాగునీటి సమస్య పరిష్కరించడంలో అధికారులు విఫలమయ్యారని గ్రామీణ ప్రాంత ప్రజలు మంగళవారం త్రాగునీటి సమస్యపై విలేకరుల దృష్టికి తీసుకువచ్చారు గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యంగా త్రాగునీటి సమస్యకు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని తక్షణమే అధికారులు గ్రామ ప్రజలకు తాగునీటి సమస్యపై స్పందించాలని అన్నారు సింగల్ ఫేస్ విద్యుత్ సరఫరా ఉండడంతో అరకొర నీళ్లు రావడంతో ప్రజలకు నీటి తిప్పలు తప్పడం లేదు.**



**ఆత్మకూరు ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ఇంద్రేశ్వరం గ్రామంలో వారానికి నాలుగు రోజులు మాత్రమే త్రాగునీరు వస్తుందని సింగిల్ ఫేస్ విద్యుత్ సరఫరా ఉండడంతో గ్రామ ప్రజలకు త్రాగునీటికి ఎన్నో ఇబ్బందులు తప్పడం లేదన్నారు త్రీఫేస్ విద్యుత్ సరఫరా ఉంటే గ్రామ ప్రజలకు వేసవికాలంలో త్రాగునీటి సమస్య పుష్కలంగా ఉంటుందని ప్రజలు వివరించారు చుట్టూ సాగునీటి జలాలు ఉన్నప్పటికీ గ్రామ ప్రజలకు గుక్కెడు మంచినీళ్లు అందించి గ్రామీణ ప్రాంత ప్రజలకు నీటి సమస్యపై ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆ గ్రామ ప్రజలు మీడియా ముఖంగా అధికారులకు విన్నపించారు గ్రామంలో బోర్ మోటర్లు, చేతిపంపులు, ప్రజలకు కావాల్సిన ప్రదేశాలలో కొత్త బోర్లు ఏర్పాటుచేసి గ్రామంలో త్రాగునీటి సమస్య లేకుండా అధికారులు చొరవ తీసుకోవాలని గ్రామ ప్రజలు తెలియజేస్తున్నారు

## అధికారులపై..
# కలెక్టర్ ఆగ్రహం..!

: అభివృద్ధి పనుల నిర్లక్ష్యం పై మండిపాటు
: సమీక్షలు కాదు సమస్యల పరిష్కరించాలి..
: ఎస్సీ కాలనీ అభివృద్ధి గాలికి వదిలేసారు !
: జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన కాలనీవాసులు

**పెద్దకడబూరు ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**
మండల కేంద్రమైన పెద్దకడబూరు లో జిల్లా కలెక్టర్ సిరి ఉన్నత అధికారులతో కలిసి మంగళవారం ఆకస్మికంగా పర్యటించి గ్రామంలో వార్డులు ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు జిల్లా కలెక్టర్ రాకతో అయా కార్యాలయలలో పనిచేస్తున్న అధికారులు పరుగులు తీశారు స్థానిక ఎస్సీ కాలనీలో ఒకటో వార్డులో అధ్వానంగా తయారైన సిసి రోడ్డు డ్రైనేజీ దుస్థితి చూసి కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు ఒకటో వార్డులో పరిస్థితి ఇంత దారుణంగా ఉన్న ఎందుకు సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టలేదని ఎంపీడీవో ప్రభావతి పై ఆగ్రహం వ్యక్తం చేశారు అభివృద్ధి పనులపై కాలయాపన కోసం కింద స్థాయి సిబ్బందితో సమీక్షలు చేయడం కాదని సమస్యలు పరిష్కరించి నప్పుడే అధికారులపై ప్రజలకు విశ్వాసం పెరుగుతుందని అన్నారు ఇంత దారుణమైన పరిస్థితిలో ఒకటో వార్డు ప్రజలు ఎలా ఉంటున్నారని ఆరా తీశారు సమస్యలపై వార్డు ప్రజలు అధికారుల దృష్టికి తెచ్చినప్పుడే సమస్యను పరిష్కరించి ఉంటే ఇంత దారుణంగా ఉండేది కాదన్నారు వెంటనే ఒకటో వార్డులో సిసి రోడ్డు డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టాలని కలెక్టర్ ఎంపిడివో ను ఆదేశించారు మరో సారి ఇక్కడ ప్రజల నుండి తనకు ఫిర్యాదులు వస్తే సంబంధిత అధికారులను సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు ఎస్సీ కాలనీ అభివృద్ధిపై ఆయా శాఖ అధికారులు చిన్న చూపు చూపిస్తున్నారని ఎస్సీ కాలనీకి చెందిన ప్రజలు, యువత కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు ఎస్సీ కాలనీకి మంజూరైన సచివాలయాన్ని పూర్తి చేయకుండా కేవలం పిల్లర్లు మాత్రమే వేసి దాదాపు 16 లక్షలు డ్రా చేసుకున్నారని అలాగే అంబేద్కర్ విగ్రహం ముందు రోడ్డు దారుణంగా తయారైన పట్టించుకోవడంలేదని గ్రామంలో కొత్త పైపులైను కుళాయి కలెక్షన్లు వేసి ఎస్సీ కాలనీ లో మాత్రం పైపులైను కుళాయి లు వేయకుండా వివక్ష చూపిస్తున్నారని అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మోడల్ స్కూల్, జగనన్న కాలనీ తదితర వాటిని పరిశీలించారు మోడల్ స్కూల్ విద్యార్థులతో మాట్లాడారు మధ్యాహ్న భోజనం నాణ్యత విద్య బోధన ప్రమాణాలు తదితర వాటి పై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు



# దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం వారిచే.. పట్టు వస్త్రాల సమర్పణ



: వస్త్రాలు సమర్పిస్తున్న చైర్మన్, ఈవో

**శ్రీశైలం ప్రాజెక్ట్ ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :**
మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని మంగళవారం నాడు శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి, విజయవాడ వారు శ్రీస్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలను సమర్పించారు. ఆ దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు బి. రాధాకృష్ణ, కార్యనిర్వహణాధికారి వి. కె.. సీనా నాయక్ ఈ పట్టువస్త్రాలు సమర్పించారు. కార్యక్రమములో ప్రధాన అర్చకులు దుర్గాప్రసాద్, పలువురు అర్చక స్వాములు, వేదపండితులు, అధికారులు, సిబ్బంది ఈ పట్టువస్త్రాలను సమర్పించడం జరిగింది. ఈసమర్పణ కార్యక్రమంలో ముందుగా ఆలయ రాజగోపురం వద్ద సంప్రదాయాన్ని అనుసరించి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు, కార్య నిర్వహణాధికారి అర్చకస్వాములు, వేదపండితులు, ఈ దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు దుర్గామల్లేశ్వర దేవస్థానం సిబ్బందికి సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. తరువాత ఆలయ రాజగోపురం వద్ద పట్టువస్త్రాల సమర్పణ సంకల్పం పఠించబడింది. అనంతరం నూతన వస్త్రాలకు పూజాదికాలు జరిపించబడ్డాయి. ఆ తరువాత మేళతాళాలతో ఆలయ ప్రవేశం చేసి స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలు ఫలపుష్పాలు, అమ్మవారికి పసుపు, కుంకుమలు గాజులు, సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా దుర్గామల్లేశ్వంస్వామి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు, కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా దుర్గామల్లేశ్వరస్వామి దేవస్థానం తరుపున ఆనవాయితీగా పట్టువస్త్రాలను సమర్పించడం జరుగుతోందన్నారు.

# బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన కలేక్టర్, ఎస్పి



**శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి10, ప్రభాతవార్త :**
మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకోని మంగళవారంనాడు భక్తుల ఏర్పాట్లపై నంద్యాల జిల్లా కేక్టర్ రాజకుమారి, నంద్యాల జిల్లా ఎస్పి సునీల్‌షెరాన్ సంయుక్తంగా పరిశీలించారు. భక్తులకు అ సౌకర్యం కలుగకుండా క్యూలైన్లు, త్రాగునీరు, అల్పాహరం, శానిటేషన్ తదితర ఏర్పాట్లపై అధికారులను అడిగితెలుసుకొని పలు సూచనలు చేసారు. విధుల్లో ఉన్నటువంటి సిబ్బంది ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. అదే విధంగా భద్రతకు సంబందించి క్షేత్రంలోని అయా ప్రాంతాల్లో కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవిణ్, ఎస్పి సునిల్‌షెరాన్‌లు సంయుక్తంగా కలిసి తిరిగి పోలిసులు అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేసారు. ఇరుముడి ధరించిన స్వాములకు ఏర్పాటు చేసిన దర్శన వేళలపై స్వాములును అడిగితెలుసుకున్నారు. భక్తులు సంయమనం పాటిస్తూ దర్శనం చేసుకోవాలని విజ్ఞప్తి చేసారు. అదే విధంగా భక్తులు పార్కింగ్ ప్రాంతాల్లో మాత్రమే వాహనాలను పార్కింగ్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలదేవస్థానం ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు పి. రమేష్‌నాయుడు, ఈఓ యం. శ్రీనివాసరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీశైల నడకదారి భక్తులకు అన్నిఏర్పాట్లు చేయాలి : జిల్లా కలెక్టర్

**నంద్యాల, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త ప్రతినిధిః**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశైల నడకదారి భక్తులకు కల్పిస్తున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ జి రాజకుమారి మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈసందర్భంగా శ్రీశైలంలోని కైలాస ద్వారం వద్ద వున్న నడకదారిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. పాదయాత్రగా శ్రీశైలం చేరుకుంటున్న భక్తులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. నడకదారిలో ఏర్పాటు చేసిన సౌకర్యాలు భక్తులకు సరిపడుగా ఉన్నాయా, ఎలాంటి ఇబ్బందులు ఎదురౌతున్నాయా అనే అంశాలపై భక్తుల అభిప్రాయాలు సూచనలు సేకరించారు. భక్తుల ఆరోగ్యభద్రత దృష్ట్యా నడకదారిలో ఏర్పాటుచేసిన మెడికల్ క్యాంపుల నిర్వహణ, వైద్యసిబ్బంది అందుబాటు అత్యవసరసేవల అమలు తీరును



జిల్లా కలెక్టర్‌పరిశీలించారు. అలాగే టాయిలెట్ల శుభ్రత, శుద్ధమైన మంచినీటి సరఫరా భోజన ఏర్పాట్లు, విశ్రాంతి కేంద్రాలు, తదితర సౌకర్యాల అమలు పద్ధతులపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని ఏర్పాట్లు పటిష్టంగా కొనసాగించాలని చిన్నలోపం కూడ తలెత్తకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ అదేశించారు. నడకదారిలో భక్తులు సురక్షితంగా సౌకర్యవంతంగా ప్రయాణించి దర్శనానికి చేరుకునేలా అన్నివిభాగాలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలం వచ్చే లక్షలాది భక్తులకు ఇబ్బందులు లేకుండా ప్రశాంతవాతావరణంలో దర్శనం కల్పించడమే ప్రభుత ్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.



# నల్లమల అడవి మార్గంలో పాదయాత్రికలకు.. మౌలిక సదుపాయాలు

: పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రత ఏర్పాటు
: వెంకటాపురం ప్రాంతాలలో భక్తులతో ప్రత్యేక చొరవ
: పాదయాత్రగా తరలివెళ్లే భక్తులకు పోలీస్ సేవలు

**ఆత్మకూరు ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**
శ్రీశైలంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆశీస్సుల కోసం రాష్ట్రంలో నలుమూలల నుంచి ఆత్మకూరు ప్రాంతంలో అడవి మార్గంలో పాదయాత్రగా తరలి వెళ్తున్న శివ స్వాములకు, భక్తాదులకు, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా పటిష్టమైన భద్రత నడమ పాదయాత్రను కొనసాగించే విధంగా పోలీస్ శాఖ ప్రత్యేక చొరవ తీసుకుందని ఆత్మకూరు అర్బన్ సీఐ, ఓ. మహేశ్వర్ రెడ్డి మంగళవారం వెంకటాపురం, పంట పొలాల మీదుగా అడవి మార్గంలో భక్తులతో కలిసి



పెద్ద నాగులూటి వీరభద్రాలయ సమీపంలో భక్తతుల మౌలిక సదుపాలపై ప్రత్యేక దృష్టి సాధించారు మెట్ల మార్గంలో పాదయాత్రికులుగా తరలి వెళ్తున్న భక్తాదుల సమస్యలపై పలు విషయాలు పరిశీలన చేశారు అన్నదాన శిబిరాలు, ఆరోగ్య కేంద్రాలు, తోపాటు ట్రాఫిక్ నియంత్రణపై



ప్రత్యేక చర్యలు తీసుకున్నారు ఈనెల 6వ తేదీ నుంచి శ్రీశైలంలో జరిగే బ్రహ్మోత్సవాలకు వేలాది సంఖ్యలో తరలి వెళుతున్న భక్తాదులకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన భద్రత ఏర్పాటు చేశారు నాగులుటి వీరభద్రాలయం, మెట్ల మార్గం, పె చెరువు, భీముని కొలను, అటకేశ్వరం, తోపాటు పలు ప్రదేశాలు సందర్శించి భక్తులకు కావాల్సిన మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు ప్రస్తుతం శ్రీశైలంలో మహాశివరాత్రి పండుగను పురస్కరించుకునేందుకు తరలి వెళ్తున్న శివ స్వాములకు, భక్తాదులకు పోలీస్ సేవలు అన్ని విధాలుగా అందిస్తామని ఆత్మకూరు అర్బన్ సీఐ, ఓ, మహేశ్వర్ రెడ్డి భక్తులకు తెలియజేశారు

# కరివేములలో ప్రారంభమైన హొన్నూరువలి స్వామి ఉరుసు ఉత్సవాలు

**దేవనకొండ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త;**
మండలంలోని కరివేముల గ్రామంలో హొన్నూరువలి స్వామి ఉరుసు వేడుకలు గంధం కార్యక్రమంతో మంగళవారం ప్రారంభమయ్యాయి. బుధవారం ఉరసు, గురువారం జియారత్ కార్యక్రమాలు చేపడతామని గ్రామపెద్దలు తెలిపారు. స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు నీటి వసతి, అన్నదానం, వసతి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. స్వామివారి దర్గాను సుందరంగా విద్యుత్ దీపాలతో అలంకరించారు.



# బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి.. డా.బి.ఆర్.అంబేడ్కర్

– ప్రజా సేవకుడు చిన్నహ్యాట శేషగిరి



**హొళగుంద, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త;** బడుగు, బలహీనవర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేడ్కర్ ప్రజా సేవకుడు చిన్నహ్యాట శేషగిరి అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం మండలకేంద్రమైన హొళగుందలోని ఎస్.బి. ఫంక్షన్ హాల్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల జ్ఞాన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండలం నుంచే గాక గద్వాల, కర్నూలు, ఆదోని, ఆలూరు, అనంతపురం తదితర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. మోటివేషనల్ స్పీకర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు ఐక్యమత్యంగా ఉండాలన్నారు. అలాగే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు చదువులోనూ రాణించాలని, ఉన్నత చదువులు చదివించాలన్నారు. సమాజ శ్రేయస్సుతో పాటు ఆర్థిక మూలాలు, సమాజంలో మంచిగా మెలగాలన్నారు. ఈ సందర్భంగా చిన్నహ్యాట శేషగిరి మాట్లాడుతూ ప్రతిఒక్కరూ తమ పిల్లలను పాఠశాలలకు పంపి విద్యావంతులుగా తీర్చిదిద్దాలన్నారు. సమాజంతో పాటు సాంకేతికతను పెంచుకుని మూఢ నమ్మకాలకు స్వస్తి పలుకుతూ విద్యా, శిక్షణ, డబ్బు అనే అంశాలపై సమతుల్యతతో సాగినప్పుడే అణగారినవర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అలాగే డా.బి.ఆర్.అంబేడ్కర్ విధి విధానాల గురించి క్లుప్తంగా వివరించారు. అంబేడ్కర్ భావజాలంతో పాటు మహాత్మా జ్యోతిరావుపూలే, సాహో మహారాజ్, కాంశీరాం, రమాభాయి, సావిత్రి వారి జీవిత చరిత్రలను ప్రతిఒక్కరూ చదువుకుని తమ పిల్లలకు తెలియజెప్పాలన్నారు. పెద్ద సంఖ్యలో పలువురు వక్తలు తమ అభిప్రాయాలను క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో బీసీవై పార్టీ జిల్లా అధ్యక్షులు ఎల్లార్తి అర్జున్, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులు ఎల్లార్తి మల్లికార్జున, అశోక్, దుర్గప్ప, తోక వెంకటేష్, ఎంపీపీ తనయుడు ఈసా, మైనార్టీ నాయకులు అబ్దుల్ సుభాన్, ఆలూరు వలి, ఖాదర్‌బాషా, ఉపాధ్యాయులు ఎ.కె.మారెప్ప, పాండురంగ, విలేకరులు విరుపాక్షి, చలపతి, చిన్నహ్యాట నాగరాజు, నాగప్ప, రవికాంత్, సంజయ్, బాషా, ముదుసర్, తాయర్, మంజునాథ్, అబుబకర్ తదితరులు పాల్గొన్నారు.




# యువత మత్తుకు బానిస కావొద్దు..



**బనగానపల్లె, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** పట్టణంలోని ఎస్వీ డిగ్రీ కళాశాల యందు శ్రీ జె కె ఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీ జె ఎస్ ఎస్ బ్రహ్మానంద చారి ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వ్యతిరేకంగా విద్యార్థులతో ప్రతిజ్ఞ కరపత్ర ఆవిష్కరణ కరపత్రాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మానంద చారి మాట్లాడుతూ మనము డబ్బులు ఇచ్చి వ్యాధులు కొని తెచ్చుకునేటివి మత్తు పదార్థాలని ఈ మత్తు పదార్థాలు అయిన డ్రగ్స్ గంజాయి మద్యపానం ధూమపానం గుట్కా వీటి వలన కలుగు నష్టాలు ప్రతి ఒక్కరు తెలుసుకొని తమ కుటుంబ సభ్యులకు తెలియజేయడమే కాకుండా పదిమందికి తెలియజేసి మంచి ఆరోగ్య సమాజాన్ని నిర్మించాలని ఈ మత్తు పదార్థాల వల్ల లక్షలాదిమంది మరణించడమే కాకుండా వారి కుటుంబాల ఆర్థిక ఇబ్బందులతో వీరి జీవితం అంధకారం అవుతుందని బ్రహ్మానంద చారి వివరించారు ఎస్వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ మునిస్వామి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మంచి సమాజాన్ని నిర్మించడానికి కృషి చేయాలని మంచి సమాజం యొక్క విశిష్టత వివరించారు ఈ కార్యక్రమంలో ఎస్ వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ మునిస్వామి రెడ్డి అధ్యాప బృందం మద్దిలేటి రెడ్డి పవన్ కుమార్ చైతన్య లలిత నాగేంద్ర సుంకన్న మొదలగు వారు మాట్లాడిన అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# డిగ్రీ కళాశాల ఆధ్వర్యములో ఘనంగా ఓపెన్ డే



**బనగానపల్లె, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో బనగానపల్లె ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓపెన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి రాజికా సంపూర్ణ సహకారం అందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డా. ఎస్. మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అందుబాటులో ఉన్న విద్యా సౌకర్యాలు, అనుభవాత్మక విద్యా విధానం, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, కెరీర్ గైడెన్స్, ప్లేస్‌మెంట్ అవకాశాలు గురించి వివరించారు. విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరడం ద్వారా తక్కువ వ్యయంతో నాణ్యమైన విద్య పొందవచ్చని ఆయన తెలిపారు. శ్రీమతి కౌసల్య దేవి, డా. నీతమ్మ, శ్రీ రామన్న, శ్రీమతి ఫైహిమ్స్, శ్రీమతి మాధవి పాల్గొని విద్యార్థులకు కళాశాలలో అందుబాటులో ఉన్న లైబ్రరీ, ల్యాబొరేటరీలు, డిజిటల్ క్లాస్‌రూమ్స్, ఎన్‌సీసీ/ఎన్ఎస్ఎస్ కార్యకలాపాలు, క్రీడా సదుపాయాలు, వివిధ కోర్సులు, విద్యార్థి శిష్యవృత్తులు, ప్రభుత్వ పథకాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే ఇంటర్ పూర్తిచేసిన విద్యార్థులు డిగ్రీలో చేరి ఉన్నత విద్యను కొనసాగించడం ద్వారా ఉద్యోగ అవకాశాలు, పోటీ పరీక్షలకు సన్నద్ధత, భవిష్యత్తులో స్థిరమైన కెరీర్ ఏర్పరుచుకోవచ్చని సూచించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు అందించే అన్ని సౌకర్యాలు మరియు వనరులను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని పిలుపు నిచ్చారు. జూనియర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, డిగ్రీ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# మెరుగైన పోషకాహారం అందించాలి..!



**కొత్తపల్లె, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** చిన్నారులకు మెరుగైన విద్య, పోషకాహారం అందించాలని ఎంపీడీవో మేరి అంగన్‌వాడీ టీచర్లకు సూచించారు. ఆమె మంగళవారం మండల పరిధిలోని దుద్యాల గ్రామ అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీచేశారు. ఈతనిఖీల్లో చినా న్నరుల హాజరు రికార్డులు పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ సిబ్బంది సమయపాలన పాటించాలని పిల్లలకు మెరుగైన నాణ్యమైన పౌష్టికాహారం అందించాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు హాజరయ్యే పిల్లల వివరాలు తెలుసుకున్నారు. పిల్లల బరువుతో వారి కొలతలు పరిశీలించారు. గర్భిణిలు, బాలింతలకు అందించే పోషకాహార నిల్వలు పరిశీలించారు. అనంతరం దుద్యాల గ్రామంలో జరిగే ఏకీకృత కుటుంబ సర్వేను పరిశీలించారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# చెంచులకు అధార్ నమోదు

– ఎంపీడివో భాగ్యలక్ష్మీ



**రుద్రవరం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** మండలంలోని కోటకొండ గ్రామ పంచాయితీ చిన్నయ్యస్వామి చెంచుగూడెంలో 40 మందికి అధార్‌కార్డు ద్వారా ప్రభుత్వ పథకాల్లో పౌల్ట్రీ ఫాం ద్వారా మేలురకం జాతి కోళ్ళను అందజేయాలని చెంచుగూడెంలో పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు డా.మనోరంజన్ ప్రతాప్‌సర్వేచేయగా ఆ గ్రామంలో 40 మందికి అధార్ లేక ఇబ్బందులు పడుతన్నారన్న విషయం గత ఐదురోజుల క్రితం వచ్చిన వార్తకు స్పందించిన రుద్రవరం ఎంపీడివో భాగ్యలక్ష్మీ మంగళవారం చిన న్యయ్యస్వామి చెంచుగూడెంలో ప్రత్యేక అధార్ క్యాంపులు ఏర్పాటుచేసి చెంచులకు అధార్ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ చెంచుగూడెంలో అధార్‌కార్డులేనివారికి ఫోన్‌నంబరు అధార్‌కు లింకుకానీ వారికి పిలిపించి అధార్‌కా ్యంపు ఏర్పాటుచేశామన్నారు. ఈఅధార్ క్యాంపును గ్రామంలోని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడివో తెలిపారు. ఈప్రత్యేక అధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినందుకు గ్రామంలోని చెంచులు ఎంపీడివోకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు డా.మనోరంజన్ ప్రతాప్, ఏహెచ్ఏ బాలునాయక్, డిజిటల్ అసిస్టెంట్ మహేంద్రనాయక్, మహిళా పోలీస్ త్రివేణి, ఏఎన్ఎం నాగేశ్వరమ్మ, అంగన్‌వాడీ టీచర్ రాజేశ్వరీ గ్రామస్థులు పాల్గొన్నారు.

# కంటి అద్దాలు పంపిణి



**చాగలమర్రి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** స్థానిక పట్టణంలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు కంటి అద్దాలు పంపిణి చేశారు. గతంలో వివిధ పాఠశాలల్లో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో కంటి వైద్యపరీక్షలు నిర్వహించారు. పోషకాహార లోపం కారణంగా పిల్లలకు కంటిచూపులో సమస్యలు ఏర్పడ్డాయని గుర్తించారు. ఈమేరకు నేత్రవైద్యసహాయకులు రమేష్ అర్హులైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 50 మందికి, బాలికల ఉన్నత పాఠశాలలో 22 మందికి, కస్తూరిబా గురుకుల పాఠశాలలో 18 మంది విద్యార్థులకు అయా పాఠశాలల హెచ్ఎంలు, 4వ ఎంపీటిసి ఇంచార్జీ జట్టి నాగరాజు చేతుల మీదుగా పంపిణి చేశారు. హెచ్ఎంలు జీవయ్య, శివలక్ష్మీ, ఎస్ఓ స్వప్న, హెల్త్ అసిస్టెంట్ మనోహర్, పీడీ శ్రీనాధ్‌రెడ్డి, జట్టి కుమార్, జట్టి సాయి, ఎఎన్ఎంలు వెంకటలక్ష్మీ, చార్లెస్ ు పాల్గొన్నారు.

# నేడు సమన్వయ సమావేశం



**మహానంది, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** మహాశివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేసేందుకు సమన్వయ సమావేశం బుధవారం నిర్వహిస్తున్నట్లు ఈవో శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఉదయం 10.30 పోచా బ్రహ్మానందరెడ్డి విశ్రాంతి భవనంలో సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సమావేశం ఆర్డీఓ అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈసమావేశానికి అన్నిశాఖల అధికారులు హాజరుకావాలని కోరారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేద్దాం

– వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్




**దేవనకొండ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త;** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12న కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు నరసారావు పిలుపునిచ్చారు. మంగళవారం దేవనకొండలో సీఐటీయూ మండల కార్యదర్శి అశోక్ అధ్యక్షతన బైకు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రిటీష్ కాలంలో అనేక పోరాటాలు, త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాల స్థానంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా చట్టాలు మార్చిందన్నారు. కార్మిక, రైతు హక్కులను కాల రాస్తోందన్నారు. నాలుగు లేబర్ కోడ్‌ల అమలు ద్వారా దేశంలో కార్మిక వర్గానికి రావాల్సిన అనేక మౌలిక సదుపాయాలు, కనీస వేతనాలు, యూనియన్ రిజిస్ట్రేషన్లు అందే పరిస్థితి లేదన్నారు. కార్మికులు ప్రశ్నించే తత్వాన్ని కోల్పోయే ప్రమాదకర చట్టాలను ఈ ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12న చేపట్టే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు, అన్నివర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్మిక, వ్యవసాయ కార్మిక, యువజన, విద్యార్థి సంఘాల నాయకులు యూసుఫ్, నాగేష్, నాగేంద్ర, రాజశేఖర్, కృష్ణ, నరేష్, రవి, భాస్కర్, వీరంజి, కోదండ, బాషా, రామంజి, నాగరాజు, రంగడు, కాంతయ్య, రాము, సోమశేఖర్, రాజు, సుధాకర్, కుమార్, చిన్న రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

– ఏఐటియుసి




**వెల్దుర్తి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** కార్మికుల హక్కుల పరిరక్షణకై ఈనెల 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటియుసి అనుబంధం చిన్నవ్యాపారస్తుల సంఘం జిల్లా కమిటీ సభ్యులు రామాంజనేయులు, ఏఐటియుసి మండల అధ్యక్షులు మాధవస్వామి, వ్యాపారస్తుల సంఘం మండల కార్యదర్శి అనిల్ తెలిపారు. స్థానిక ఏఐటియుసి కార్యాలయంలో మంగళవారం వారు కార్మికసంఘం నాయకులతో మాట్లాడుతూ వెల్దుర్తి గ్రామపంచాయతీలోని వారం సంతమార్కెట్ రోజున చిన్నవ్యాపారస్తులు సుంకాలు చెల్లించలేక ఇబ ్బందులు పడుతున్నారని వీటని రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారం సంత మార్కెట్‌లో సదరు వేలంపాటదారుడు వ్యాపారస్తులకు త్రాగునీరు, మౌలికవసతులు కల్పించకపోగా సుంకాలు అధికంగా వసూలు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా, మండల నాయకులు రామాంజనేయులు, మాధవస్వామి, అనిల్, బషీర్, వెంకటేష్, దాసరి వెంకటేష్, బుడగజంగాల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మెను జయప్రదం చేయండి

– ఏపి అంగన్‌వాడీవర్కర్స్ సంఘం



**వెల్దుర్తి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారంకై ఫిబ్రవరి 12న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఏపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జె.లలిత కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్బంఅ ఆమె ఆ సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి జె.లలిత, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎన్.సి.హెచ్.సుప్రజ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు సుబ్బరావమ్మ, వి.ఆర్.జ్యోతితో పాటు ఏఐటియుసి రాష్ట్ర కమిటీ నాయకులతో కలిసి స్త్రీశిశు సంక్షేమశాఖ డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి మంగళవారం సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్బంగా రాష్ట్ర నాయకురాలు జె.లలిత మాట్లాడుతూ అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. కనీస వేతనాలు రూ.22వేలు ఇవ్వాలన్నారు. గ్రాడ్యూయిటీ 1972 చట్టం ప్రకారం అమలు చేయాలన్నారు. సంక్షేమపథకాలు అందరికి అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గణపురంలో ధార్మికకార్యక్రమాలు ప్రారంభము




**పగిడ్యాల, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త** తిరుమల తిరుపతి దేవస్థానము హిందూ ధర్మప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో పగిడ్యాల మండలం యం.గణపురంలోని శివాలయం నందు మంగళవారం ఐదురోజుల ధార్మిక కార్యక్రమాలను తి.తి.దే ఉమ్మడి జిల్లాల కార్యనిరా ్వహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంగళవారం నుండి శుక్రవారం వరకు ప్రతిరోజు ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజనమండలిచే భజన కార్యక్రమాలుతోపాటు శుక్రవారం గోపూజ కుంకుమార్చన కార్యక్రమాతో పాటు శనివారం ఆంజనేయస్వామి దేవస్థానం నందు భజన కార్యక్రమాలు ఏర్పాటు చేశామనీ అందరు పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలనీ ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మ ప్రచారమండలి సభ్యులు అంబటి శివశంకరెడ్డి, సర్పంచ్ ప్రతాపరెడ్డి, బి.ప్రభాకరెడ్డి, విజయభాస్కరెడ్డి, ఎల్లయ్య, చంద్రప్ప, వెంకటేశ్వర్లు, శివన్న, పాల్గొన్నారు.

# నెరణికి గ్రామంలో ఉపాధి పనులు చేపట్టండి

– ఎంపీడీఓకు వినతి



**హొళగుంద, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త;** మండలంలోని నెరణికి గ్రామంలో గత 12 నెలలుగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులు పూర్తిగా నిలిచిపోయాయని, దీంతో పేద కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బాలల హక్కుల పరిరక్షన కమిటీ అధ్యక్షులు ఎస్.కెంచప్ప తెలిపారు. మంగళవారం ఆయన ఎంపీడీఓ ను కలిసి ఉపాధి పనులు గ్రామంలో చేపట్టాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి లేకపోవడంతో సుమారు 40 కుటుంబాలు చిన్న పిల్లలతో కలిసి గుంటూరు ప్రాంతానికి వలస వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గ్రామంలో అనేక మంది బాలబాలికలు తమ విద్యను మధ్యలోనే నిలిపివేయాల్సిన దుస్థితి ఏర్పడుతోందన్నారు. ఈ వలసల ప్రభావం నేరుగా గ్రామ విద్యా వ్యవస్థపై పడుతుందన్నారు. స్పందించిన ఎంపీడీఓ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. నాయకులు మల్లికార్జున, దేవప్ప, పక్కీరప్ప, గోవర్ధన్, లింగంపల్లి శేషగిరి, శివలింగ పాల్గొన్నారు.

# మండల పరిషత్ అధికారులతో సమీక్షించిన డీడీఓ

– సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశం



**గడివేముల, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన గడివేములలోని మండల ప్రజా పరిషత్‌ను డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (డీడీఓ) తీగల శివారెడ్డి మంగళవారం సందర్శించారు. మండల పరిషత్ పరిధిలోని పన్నుల వసూళ్లు, పన్నేతర ఆదాయ వసూళ్లు, పారిశుద్ధ్య నిర్వహణ, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, సిబ్బంది హాజరు, ఎస్‌జీఎస్‌డబ్ల్యూ సేవలు తదితర అంశాలపై సమగ్రంగా పరిశీలన చేసి సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు సకాలంలో, సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే డేటాను కచ్చితంగా నవీకరించాలని, సిబ్బంది హాజరు విషయంలో క్రమశిక్షణ పాటించాలని స్పష్టం చేశారు. అలాగే పన్నుల వసూళ్లలో పురోగతి సాధించి, పారిశుద్ధ్య నిర్వహణను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. ఈఓపీఆర్‌డీ మహీధర్‌రెడ్డి, సంబంధిత మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆత్మకూరులో ముమ్మరంగా కొనసాగుతున్న సంక్షేమ వసతి గృహాల అభివృద్ధి పనులు

**ఆత్మకూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** ప్రభుత్వ వసతి సంక్షేమ గృహాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా కూటమి ప్రభుత్వంలో కోట్లాది రూపాయల నిధులను కేటాయించి ఆధునిక టెక్నాలజీతో నాణ్యమైన అభివృద్ధి పనులను కొనసాగిస్తున్నారు మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నూతనంగా నిర్మిస్తున్న, రూ" 2. కోట్ల అభివృద్ధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి ఈ పనులను పర్యవేక్షణ చేసేందుకు సంబంధించిన శాఖ అధికారులు నాణ్యత పరిణామాలు భవనాల భద్రత తో పాటు కూడిన పలు అంశాలను పరిశీలన చేశారు శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి సహకారంతో ప్రభుత్వ వసతి సంక్షేమ గృహాలలో చదువుకుంటున్న విద్యార్థులకు కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించడమే కూటమి ప్రభుత్వం ఆశయం అంటూ పలు అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

# శ్రీశైలం పాదయాత్రగా వెళ్లే భక్తాదులకు రెడ్ క్రాస్ సొసైటీ సేవలు అభినందనీయం





**ఆత్మకూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** దేశంలోనే ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీశైలం పుణ్యక్షేత్రానికి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా వేలాది సంఖ్యలో శ్రీశైలానికి పాదయాత్రగా తరలి వెళ్తున్న శివ స్వాములకు, భక్తాదులకు, రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆత్మకూరు తాసిల్దార్ రత్న రాధిక అన్నారు మంగళవారం మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో పాదయాత్రగా వెళ్లే భక్తాదులకు మందులు, అన్నదాన కార్యక్రమంలో పాల్గొని తాసిల్దార్ చేతుల మీదుగా శివ స్వాములకు అన్నదానం పంపిణీ ఈ సందర్భంగా తాసిల్దార్ రత్న రాధిక మాట్లాడుతూ.. శ్రీశైలంలో భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆశీస్సుల కోసం పాదయాత్రగా తరలివెళే భక్తాదులు ఎంతో పుణ్యం చేసుకున్నారని అన్నారు నల్లమల్ల అడవి మార్గంలో దాదాపు పది రోజులపాటు పాదయాత్రగా తరలి వెళ్లడం ఎంతో గొప్ప విషయమని తెలియజేశారు ముఖ్యంగా శ్రీశైలం తరలి వెళ్లే భక్తాదులకు మంచినీటి వసతులు, వైద్య శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం ఎంతో పుణ్య కార్యక్రమాలని చెప్పారు మహాశివరాత్రి పండగ సందర్భంగా భక్తులకు ఆత్మకూరు మండల ప్రజలకు ముందస్తు అభినందనలు తాసిల్దార్ రత్న రాధిక తెలియజేశారు. రెడ్ క్రాస్ సొసైటీ కమిటీ సభ్యులు డాక్టర్ వెంకటేశ్వర్లు, డాక్టర్ మక్బూల్ బాషా, డాక్టర్ పెరుమాల చింతలయ్య, డాక్టర్ ఖయ్యూం, డాక్టర్ సలాం, రెవెన్యూ శాఖ సిబ్బంది పాల్గొన్నారు

# నక్కలదిన్నెలో పార్వేట ఉత్సవాలు



**రుద్రవరం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** అహోబిల లక్ష్మీనరసింహస్వామి పార్వేట ఉత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి లక్ష్మీనరసింహస్వామి పార్వేట పల్లకీ నక్కలదిన్నె గ్రామానికి చెందిన స్వామివారి పల్లకీ గ్రామ పొలిమేర వద్దకు చేరుకోగానే గ్రామపెద్దలు, అధికారులు మేళతాళాలతో స్వామి పల్లకీకి ఎదురేగి గ్రామంలోకి స్వాగతం పలికారు. గ్రామంలోనే పలు తెలుపులపై స్వామివారి పల్లకీ కొలువుదీరగా గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు లింగారెడి మంగళవారం స్వామివారికి ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారి రాకతో గ్రామంలో తిరునాల వాతావరణం ఏర్పడింది. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఎస్ఐ జయప్ప పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# మైనార్టీ, దూదేకుల సమస్యలను పరిష్కరించాలని వినతి



**హొళగుంద, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త;** నంద్యాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండీ ఫారుక్ నివాసంలో ఆయన తనయుడు, టీడీపీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండీ ఫిరోజ్‌ను హొళగుంద మండల టీడీపీ కో కన్వీనర్ జాకీర్, టీడీపీ మైనార్టీ హొళగుంద మండల అధ్యక్షుడు ముల్లా మోయిన్‌లు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మైనార్టీ దూదేకుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలూరు టీడీపీ ఇన్‌చార్జి వైకుంఠ జ్యోతి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వైకుంఠం శివప్రసాద్ సూచన, ఆదేశాల మేరకు మంత్రి తనయుడిని కలిసి విన్నవించడం జరిగిందన్నారు. మండలకేంద్రమైన హొళగుందలో శ్మశాన వాటికకు ప్రహరీ గోడ లేకపోవడంతో మైనార్టీ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మైనార్టీల సమస్యలను పరిష్కరించాలని కోరారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు శ్రీధర్, ఫోటో భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వపు విద్యార్థి వితరణ




**చాగలమర్రి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** పూర్వపు విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలల అభివృద్ధికి మౌలికసదుపాయాల కల్పనకు వితరణ విరాళాలు, సేవలు అందిస్తు ఆదర్శంగా నిలుస్తున్నారు. స్థానిక పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల పూర్వపు విద్యార్థి ఇటీవల పదవి విరమణ చెందిన మండలంలోని పెద్దవంగలి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణరెడ్డి తాను చదువుకున్న పాఠశాలకు రూ.16 వేలు విలువచేసే 10 కుర్చీలను వితరణగా పాఠశాల హెచ్ఎం జీవయ్యకు మంగళవారం అందజేశారు. పాఠశాల కోసం దాతృతా ్వన్ని చాటుకున్న నారాయణరెడ్డిని పలువురు ఉపాధ్యాయులు అభినందిస్తు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఐడికె శాస్త్రీ, నారాయణమూర్తి, శివశంకర్, పీడీ శ్రీనాథ్‌రెడ్డి, మహబూబ్ బాష తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకే ప్రజ్ఞ వికాసం పరీక్ష



**- ఆదోని ఎక్సైజ్ సీఐ సైదుల్**

**ఆదోనిలీగల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త;** విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు అంటే భయం పోగొట్టి వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ప్రతి సంవత్సరం ఎస్ఎఫ్ఐ, యూటీఎఫ్ ఆధ్వర్యంలో ప్రజ్ఞ వికాసం పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని ఆదోని ఎక్సైజ్ సీఐ సైదుల్ పేర్కొన్నారు. మంగళవారం ఎస్ఎఫ ఐ, యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజ్ఞా వికాసం పరీక్ష ప్రశ్నా పత్రాలను వారు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆదోని ఎక్సైజ్ సీఐ సైదుల్ మాట్లాడుతూ నిత్యం విద్యారంగ సమస్యల పరిష్కారం ఎస్ఎఫ్ ఐ ఆందోళనలు నిర్వహిస్తూనే పదో తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు అంటే భయం పోగొట్టేందుకు, విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ప్రజ్ఞా వికాసం పరీక్షలు నిర్వహించడం చాలా మంచి కార్యక్రమని కొనియాడారు. ఇలాంటి ప్రతిభా పరీక్షల వల్ల విద్యార్థుల్లో ఉన్న భయం, ఆందోళనలు తొలగిపోయి, పరీక్షలు బాగా రాసేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. ప్రజ్ఞ వికాసం పరీక్ష నిర్వహించిన ఎస్ఎఫ్ఐ నాయకులను ఆయన అభినందించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ నూతనంగా పబ్లిక్ పరీక్షలు రాయబోతున్న పదో తరగతి విద్యార్థులకు పరీక్షలంటే భయం లేకుండా ఉండేందుకు ముందస్తుగా ప్రతి ఏడాది ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రజ్ఞ వికాసం పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు, ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు సంజయ్, కార్యదర్శి శశిధర్, నాయకులు జగన్, యశ్వంత్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయాలలో మూలన పడేసిన ప్రింటర్లు

**- అధికారుల నిర్లక్ష్యం పై ప్రజలు ఆగ్రహం**



**తుగ్గలి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన తుగ్గలి, జొన్నగిరి-1 గ్రామ సచివాలయాల్లో ప్రభుత్వ పనుల కోసం సరఫరా చేసిన కంప్యూటర్లు, ప్రింటర్లు ఉపయోగం లేక మూలన పడవేసిన దుస్థితి నెలకొంది. కొన్ని నెలలుగా మరమ్మత్తులకు నోచుకోక పలుకారణాలతో ఇవి మూలకు పడవేసినట్లు తెలుస్తోంది. దీంతో అవి దుమ్ము ధూళితో మూలకు దిష్టిబొమ్మలా పడివున్నాయంటూ సచివాలయాలకు వచ్చిన స్తానిక ప్రజలు తీవ్రంగా విమర్శిస్తున్నారు. గ్రామ సచివాలయాల ద్వారా జారీ చేయాల్సిన ఆదాయ, నివాస, జనన..మరణ ధృపత్రాలు, రైతు సంభంధిత పత్రాలు, పించన్ దరఖాస్తులు, రేషన్ నివేదికలు తదితర సేవలు ప్రింటర్లపై ఆధారపడి ఉంటాయి. అయితే ప్రింటర్లు పని చేయకపోవడంతో పలు సచివాలయాల్లో ప్రజలు సమీపంలోని మీ సేవా కేంద్రాలు లేదా ప్రైవేట్ దుకాణాలకు వెళ్లి ప్రింట్లు తీసుకురావలసిన పరిస్థితి ఏర్పడింది. దీంతో పనుల ఆలస్యం, పజలకు అదనపు ఖర్చులు తప్పడంలేదు అంటూ అధికారులపై తీవ్రంగా మండిపడుతున్నారు. సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలను అంధించాలనే లక్ష్యంతో కోట్లాది రూపాయలు వెచ్చించి పరికరాలు అంధించినప్పటికి వాటి నిర్వహాణలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజాధనం వృధా అవుతోందని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైన సంభంధిత అధికారులు స్పంధించి మూలన పడిఉన్న ప్రింటర్లను తక్షణమే మరమ్మత్తులు చేయించాలని పలువురు కోరారు.

## నాగలూటి అన్నదాన గ్రూప్ సభ్యులకు టీషర్ట్ పంపిణి




**ఎమ్మిగనూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బి.వి జయ నాగేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా నాగులూటీ సభ్యులకు టీ షర్ట్స్ పంపిణీ చేశారు. మేఘన స్పోర్ట్స్ వీరారెడ్డి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం వెంకటాపురం నుండి శ్రీశైలం పాదయాత్రకు వెళ్లే భక్తులకు నల్లమల్ల అటవీ ప్రాంతంలో ఉన్న నాగలూటి వీరభద్ర స్వామి ఆలయం ప్రాంతంలో మహాశివరాత్రి సందర్భంగా పాదయాత్ర చేసే భక్తులకు అన్నదానం ఏర్పాటు చేస్తున్నరని వారికి ఏదో ఒక్కటి చేయాలాని ఆలోచన ద్వారా ప్రతి సంవత్సరాం దుస్తులు ను ఇవ్వాలి అన్ని నిర్ణయం తీసుకొని వారి సభ్యులకు ఇవడం జరుగుతుందన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే డా : బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి గారి చేతుల మీదుగా 50 టీ షర్ట్స్ పంపిణీ చేశారు. టీషర్ట్స్ పంపిణీ చేసిన వీరారెడ్డిని ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి ప్రతేకంగా అభినందించారు. ముందు ముందు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేసుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. సామాజికవేత్త డా : మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు,పట్టణ టీడీపీ అధ్యక్షులు మహేశకుమార్, గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.

## భవిష్యత్ అంతా ఏఐదే..

**- నైపుణ్యాలను మెరుగు పరుచుకుంటే మంచి భవిష్యత్ - ప్రొఫెసర్ వేణుగోపాల్‌రావు**
**- ఫ్యూచర్ రెడీ స్కిల్స్ ఇన్ ఏఐపై అవగాహన సదస్సు**





**ఆదోనిలీగల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త;** భవిష్యత్ అంతా ఏఐ దేనని, విద్యార్థులు నైపుణ్యాలను మెరుగు పరుచుకుంటే మంచి భవిష్యత్ ఉంటుందని ప్రొఫెసర్ వేణుగోపాల్ రావు పేర్కొన్నారు. ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో మంగళవారం వాణిజ్య శాస్త్రం విభాగం ఆధ్వర్యంలో ఫ్యూచర్ రెడీ స్కిల్స్ ఇన్ ఏఐపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ వేణుగోపాల్‌రావు (పూర్వపు వైస్ ఛాన్సలర్, హిమాలయన్ విశ్వవిద్యాలయం, అనంతపురం) వారు విద్యార్థులకు ఫ్యూచర్ రెడీ స్కిల్స్ ఇన్ ద ఏజ్ ఆఫ్ ఏఐ అనే అంశంపై గెస్ట్ లెక్చర్ ఇచ్చారు. ఏఐ యుగంలో విద్యార్థులు అవసరమైన నైపుణ్యాలు, భవిష్యత్ ఉద్యోగ అవకాశాలకు ఎలా సిద్ధం కావాలి అనే విషయాలను వివరించారు. ఏఐతో కలిసి పనిచేసే స్కిల్స్ నేర్చుకోవడం ఎంతో అవసరమని ఆయన తెలిపారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.చంద్రశేఖర్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.బాలస్వామి, కళాశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ గెస్ట్ లెక్చర్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని అధ్యాపకులు స్పష్టం చేశారు.

## మృతుని కుటుంబానికి భీంరెడ్డి ఆర్థిక సాయం

**- సభ్యులకు రూ.10 వేలు అందజేత**



**మంత్రాలయం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త;** మండల పరిధిలోని చెట్నహళ్లి గ్రామానికి చెందిన మేకల రాఘవేంద్ర సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న వైసీపీ మండల అధ్యక్షులు గురెడ్డి భీంరెడ్డి మంగళవారం మృతుని కుటుంబాన్ని సందర్శించారు. రాఘవేంద్ర మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ధైర్యంగా ఉండాలని అభయమిచ్చారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. తండ్రిని కోల్పోయిన పిల్లలను ఎత్తుకొని ఓదార్చారు. ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి ఆదేశాల మేరకు కుటుంబ సభ్యులకు తక్షణ సాయంగా రూ.10 వేలు అందజేశారు. వీరి వెంట మంత్రాలయం సర్పంచ్ భీమయ్య, చెట్నహళ్లి సర్పంచ్ ఆంజనేయులు, ఎంపీటీసీ రామాంజనేయులు, అల్లింగప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యశాలలో డ్రైనేజీ సమస్యపై పునరుద్ధరణ పనులు



**కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** ప్రభుత్వ వైద్యశాల ప్రాంగణంలో బ్లాక్ అయిపోయిన డ్రైనేజీ సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు పునరుద్ధరణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ పనులలో భాగంగా సివిల్ పనులు గత మూడు రోజులుగా సుమారు మూడు అడుగుల లోతు వరకు తవ్వకాలు చేపట్టి, డ్రైనేజీ లైన్‌ను పూర్తిగా శుభ్రం చేసి షిఫ్ట్ తీసే ప్రక్రియను నిర్వహిస్తున్నారు. గత ఆదివారం నుంచి ఈ పనులు నిరంతరంగా కొనసాగుతున్నాయని, డ్రైనేజీ పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలంటే ఇంకా రెండురోజులు సమయం పడుతుందని సంబంధిత ఏఈ తెలిపారు. పనులు పూర్తయ్యాక వైద్యశాల పరిసరాల్లో పారిశుధ్య సమస్యలు తొలగి, రోగులు మరియు సిబ్బందికి ఇబ్బందులు తగ్గుతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## వైకాపా కార్యకర్తలకు అండగా నిలుస్తాం..!



**ప్యాపిలి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** వైకాపా కార్యకర్తలకు అండగా నిలిచి కార్యకర్తలను తమ కుటుంబ సభ్యులుగా చూసుకోవడమే తమ లక్ష్యమని వైసీపీ యువనేత బుగ్గన అర్జున్ రెడ్డి అన్నారు. అనారోగ్యంతో బాధ పడుతు న్నపెద్ద సుంకయ్యను మంగళవారం పరామర్శించారు. అదే విధంగా కంటి ఆపరేషన్ చేసుకున్న బోరెడ్డి కృష్ణారెడ్డిని కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ కార్యకర్తలు కలిసికట్టుగా పని చేద్దామని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు మెట్టుపల్లె వెంకటేశ్వర రెడ్డి, చిన్న సుంకయ్య, గడ్డం భువనేశ్వర్ రెడ్డి,బొర్రా మల్లిఖార్జునరెడ్డి, మస్తాన్ ఖాన్, పుల్లారెడ్డి, మతం భాస్కర్ రెడ్డి, పోతుదొడ్డి కృష్ణమూర్తి, సోమశేఖర్, కొండయ్య, ప్రభాకర్ రెడ్డి, నాగరాజు, పాండు పాల్గొన్నారు..

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి



**ఆదోని విద్య, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** ఈనెల 12న దేశవ్యాప్తంగా జరుగు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక సంఘాలు ర్యాలీ నిర్వహించాయి ఈ ర్యాలీలో ఏఐటీయూసీ సిఐటియు ఐఎఫ్టియు తదితర కార్మిక సంఘాలు నాయకులు భారీగా పాల్గొన్నారు ఏఐటియుసి నాయక్వు అజయ్ బాబు మాట్లాడుతూ పనిగంటలు ఓవర్ టైం వారాంతపు సెలవులు జాతీయ పండుగ సెలవులు పని ప్రదేశంలో భద్రత ఆరోగ్య సౌకర్యాలు అమలు కాకుండా ఈ లేబర్ కోడ్స్ అడ్డుకుంటుందని దీనిని నిరసిస్తూ అన్ని జాతీయ కార్మిక సంఘాలు ఉపాధ్యాయ సంఘాలు ఉద్యోగ సంఘాలు ఈనెల 12న జరిగి సమ్మెలో పాల్గొని తమ సంఘీభావం తెలియజేయాలని కోరారు సిఐటియు నాయకులు ఈరన్న మాట్లాడుతూ లేబర్ కోడ్ అమల్లోకి వస్తే 299 వరకు కార్మికులు పనిచేసే పరిశ్రమలను ప్రభుత్వ అనుమతి లేకుండానే మూసివేసే కార్మికులను తొలగించే అధికారం యాజమాన్యాలకు వస్తుందని 300 మంది పైన కార్మికులు ఉంటే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అనుమతి తో కేవలం నోటిఫికేషన్ ద్వారా కార్మికు లను తొలగించే అధికారం యాజమాన్యానికి ఉంటుందని దుయ్యబట్టారు కొత్తగా పెట్టే ఫ్యాక్టరీల్లో కార్మిక చట్టాలను అనుకున్నంత కాలం నిలిపివేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు వర్తిస్తుంది పిఎఫ్ ఈఎస్ఐ పెన్షన్ పథకాలను కేంద్ర ప్రభుత్వం కేవలం నోటిఫికేషన్ ద్వారా మార్చే అధికారం కేంద్ర ప్రభుత్వానికి వస్తుంది అని ఐఎఫ్టియు నాయకులు వెంకప్ప అన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఎంకప్ప నాగరాజు మున్సిపల్ కార్మికులు సిఐటియు నాయకులు ఐఎఫ్టియు నాయకులు సిపిఐ మండల కార్యదర్శి రాజు రైతు సంఘం నాయకులు లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొని మున్సిపల్ మైదానంలో ర్యాలీని ఉద్దేశించి మాట్లాడారు.

## వైఎస్ షర్మిల యాత్రను విజయవంతం చేయండి

**- మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ఖాదర్‌బాష**
**- ఈనెల17న పత్తికొండకు రానున్న వైఎస్ షర్మిల గ్రామీణ ఉపాధిహామీ పరిరక్షణ యాత్ర..**



**వెల్దుర్తి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** ఏపీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిల చేపట్టిన గ్రామీణ ఉపాధిహామీ పరిరక్షణ యాత్ర కర్నూలు జిల్లాకు రానున్న సందర్బంగా కాంగ్రెస్‌పార్ట్ శ్రేణులు ఉపాధిహామీ కూలీలు ఎక్కువ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖాదర్‌బాష అన్నారు. స్థానిక కార్యాలయంలో మంగళ వారం ఆయన కర్నూలు జిల్లా కాంగ్రెస్‌పార్టీ నాయకులు బజారన్న, బతుకన్న, షేక్. ఖాజాహుస్సేన్, ఖాద్రిబాష, లాజర్, రేపల్లెప్రతాప్, భాస్కర్‌లతో కలిసి ఈ యాత్రకు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఖాదర్‌బాషతో పాటు జిల్లానాయకులు మాట్లాడుతూ ఈనెల17న పత్తికొండకు ఏపీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిల వస్తున్నారన్నారు. పార్టీశ్రేణులు ఈయాత్రలో పాల్గొనాలని వారు కోరారు. విబి.గ్రామ్.జీ చట్టాన్ని ఉపసంహారించుకోవాలని, గ్రామీణ ఉపాధిహామీ (ఎంజిఎన్‌ఆర్‌ఈజిఏ) లో చేసిన మార్పులను వెంటనే రద్దు చేయాలి. మహాత్మాగాంధీ పేరు పునరుద్దరించాలన్నారు.

## ఈకేవైసీ తప్పనిసరి

**కొత్తపల్లె, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** రబీసీజన్‌లో పంట నమోదు పూర్తి అయిన రైతులు ఈకేవైసీ చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి అమిరున్నీసా బేగం రైతులకు సూచించారు. ఆమె మంగళవారం మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం అందించే వివిధ ప్రయోజనాలు పొందేందుకు ఫార్మర్ అప్లికేషన్ స్మార్ట్‌ఫోన్‌లో తప్పనిసరిగా ఇన్‌స్టాల్ చేసుకోవాలన్నారు. ఈఅప్లికేషన్ ద్వారా రైతుల పంట నమోదు, చీడపీడల సమాచారం, మార్కెట్ పంట ధరలు, ముఖ్యమైన అధికారుల వివరాలు సమాచారం మొత్తం ఈ అప్లికేషన్ ద్వారా తెలుసుకోవచ్చున్నారు.

## 12న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి




**నందికొట్కూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** కేంద్ర కార్మిక సంఘాలు అఖిలభారత రైతు కిసాన్ సంయుక్త మోర్చా ఆధ్వర్యంలో ఈ నెల 12న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి టి..రమేష్‌కుమార్, ఎం.నాగేశ్వర్‌రావు పిలుపు నిచ్చారు. మంగళవారం స్తానిక పార్టీ కార్యాలయంలో సిపిఎం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతు బ్రిటిష్ కాలం నుండి భారతదేశ కర్మీక వర్గం ప్రాణ త్యాగం చేసి సాధించుకున్న 44 కార్మీక చట్టలను రద్దు వెనుక బిజెపి ప్రధాన మంత్రినరేంద్ర మోడీ కార్పోరేట్ శక్తుల కుట్ర దాగి ఉందన్నారు.ఈలేబర్ కోడుల వలన కార్మీక వర్గానికి ఎనిమిది గంటల పని విధానం ఉద్యోగ భద్రత సంఘాలు పెట్టుకునే అధికారం సమ్మె హక్కులాంటి అనేక హక్కులు కోల్పోయే యజమానులకు భానిసలుగా మార్చె ప్రమాదం ఉందన్నారు. మస్యల సాధనకై తలపెట్టి సార్వత్రిక సమ్మెలో అధిక సంఖ్యలో ఉద్యోగ కార్మీకులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. సిపిఎం నాయకులు ఎం.కర్ణ, శ్రీనువాసులు, రాము, రంగమ్మ, ఓబులేష్, లింగస్వామి పాల్గొన్నారు.

## బకాయి పడ్డ రూ,7 వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ పై చర్చ జరగాలి




**నంద్యాల హాస్పటల్, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు రావలసిన రూ..7 వేల కోట్ల ఫీజు రియంబర్స్మంట్ పై ఈ నెల 11నుంచి జరిగే అసెంబ్లీ సమావేశాలలో చర్చ జరగాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని గిరినాథ్ సెంటర్‌లో నిరసన కార్యాక్రమం నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సుధీర్ మాట్లాడుతు రాష్టంలో ఉన్నత విద్య అభ్యసిస్తూన్న విద్యార్థులు లక్షల్లో ఉన్నారని, ప్రధానంగా పి.జి.డిగ్రీ, ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులకు వేల కోట్లలో పెండింగ్‌లో ఉన్న ఫీజురియంబర్స్మంట్, స్కాలర్స్ షిప్పులు గత రెండు ఏళ్ళుగా బకాయిలు ఉన్నాయని దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, యాజమన్యాల ఒత్తిడితో విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారని ఆయన వేదన వ్యక్తం చేశారు. కావున ఇప్పటికైనా నాయకులు స్పంధించి దీనిపై అసెంబ్లీలో చర్చ జరిగేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్ల సహాయ కార్యదర్శి హారివర్దన్, శివకుమార్, సభ్యులు సాయికుమార్, విజయ్, అనిల్, మధు పాల్గొన్నారు.

## శ్రీశైల మాలాధారణ శివస్వాములపై లాఠీ చార్జ్ చేయడం ధుర్మార్గం



**పత్తికొండ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** ఎంతో పవిత్రంగా ఉంటూ 41 రోజులు దీక్షతో భక్తిభావంతో ఉండి శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామి వారిని దర్శించుకునేందుకు వెళ్ళిన శివస్వాములపై పోలీసులు లాఠీ చార్జ్ చేయడం చాల ధుర్మార్గమైన చర్య అని పత్తికొండ నియోజకవర్గం కో-కన్వీనర్ గోవర్ధన్ నాయుడు అన్నారు.మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతు శివస్వాములపై అదనపు ఎస్పీ సమక్షంలో ఇరుముడితో పాదయాత్రగా అక్కడికి చేరుకున్న శివస్వాములపై లాఠీచార్జ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. శైవ భక్తులపట్ల అధికార యంత్రాంగం సంయమనం పాటించాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. అధికార యంత్రాంగమే సహానం కోల్పయి ఇలాంటి దాడులకు పాల్గొనడం సమంజసం కాదని ఇందుకు భాధ్యులైన వారిపి చర్యలు తీసుకొని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని యన డిమాండ్ చేశారు.

## పంట కాలువల నిర్మాణానికి బడ్జెట్‌లో నిధులు కేటయించాలి



**పత్తికొండ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** హాంద్రీనీవా ప్రధాన కాలువ కింద ఉన్న పందికొన, కృష్ణగిరి, రిజర్వాయర్లు కుడి ఎడమ కాలువలు స్థిరకరణ పనులు, పంటకాలువలు నిర్మాణం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ బడ్జెట్‌లో నిధులు కేటాయించి జిల్లాలో లక్షలాధి ఎకరాలకు సాగునీరు అంధించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ, ఏపి రైతు ససంఘం ఆధవ్యంలో స్తానిక నాలుగుస్థంభాల ప్రధాన రహాదారిలో ధర్నా చేశారు. ఆయన మాట్లాడుతు పంట కాలువలు నిర్మాణం పూర్తి కావడానికి రూ.200 కోట్లు ఖర్చు అవుతుందని అప్పటి కలెక్టర్ రాష్ట్ర ప్రభుతా ్వనికి నివేదిక పంపారని, ఆ నివేదికను జలవనరుల ద్వారా పంపాలని ప్రభుత్వం వెనక్కి పంపిందని వెంటనే జలవనరుల శాఖ అధికారులు ప్రభుత్వానికి పంపారని దానిని కూడా ప్రభుత్వం వెనక్కి పంపించిందని ఆయన తెలిపారు. పత్తికొండ నియోజకవర్గం అత్యంత వెనుకబడిన ప్రాంతమని, దీనిపై అవగాహన ఉన్న ఎమ్మెల్యే అసెంబ్లీలో మాట్లాడాలని కోరారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం అధికారికి వినతి పత్రం అందజేశారు. సిపిఐ నాయకులు కారుమంచి, సురేంద్రకుమార్,ఎం,కారన్న, కృష్ణయ్య, పెద్ద ఈఈరన్న, గిడ్డయ్యగౌడ్, నేట్టేకంఠయ్య, పాల్గొన్నారు.

## 12న జరుగు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



**ఆస్పరి,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** ఈ నెల 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటియుసీ తాలుకా అధ్యక్షులు కృష్ణమూర్తి, రైతు సంఘం మండల అధ్యక్షులు బడేసాహెబ్ పిలుపు నిచ్చారు. మంగళవారం స్తానిక సిపిఐ కార్యాలయంలో సమ్మె గోడ పత్రికలను విడుదల చేశారు.. అనంతరం వారు మాట్లాడుతు కార్మీకులకు శాపంగా మారిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాఆలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ ఆపాలని వారు డిమాండ్ చేశారు. ఆశా, అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని వారు కోరారు. అన్ని సమస్యల పరిష్కారం కోసం జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు, కార్మీకులు పాల్గొన్నారు.

## శివభక్తులపై లాఠీచార్జ్ చేయడం భాధాకరం



**తుగ్గలి, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :** పవిత్ర పుణ్యక్షేత్రంలో మాలవేసుకున్న శివ స్వామలు, సామాన్య భక్తులపై పోలీసు లాఠీచార్జ్ చేయడం చాలా భాధాకరమని ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి రాంపల్లి రంగయ్య అన్నారు. జరిగిన సంఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు. మంగళవారం విలేకర్లతో మాట్లాడుతు 41 రోజులు ఎంతో కఠినమైన దీక్షను భక్తిశ్రద్ధలతో పూర్తి చేసుకొని ఇరుముడి కట్టుకొని శ్రీభ్రమరాంబ మల్లిర్జానస్వామి వారిని దర్శించుకునేందుకు కొండపైకి వచ్చిన శివ స్వాములపై పోలీసులు దాడి చేయడం ధుర్మార్గమన్నారు. భక్తులకు సహాకరించాల్సిన అధికార యంత్రాంగమే సమయనం కోల్పోయి శివమాల ధరించిన భక్తులపై బలప్రయోగానికి దిగడం ధుర్మార్గమన్నారు. వెంటనే పోలీసులపై చర్యలు తీసుకోవాలని ఇలాంటి సంఘటనలు పునారవృతం కాకుండా ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## శ్రీశైలం పాదయాత్ర భక్తులకు అన్నదానం



**నందికొట్కూరు,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:** త్రి ఏడాది పట్టణ సమీపంలోని జమ్మిచెట్టు పండుస్వామి ఆధ్వర్యంలో శ్రీశైల పాద యాత్రకు వేళ్ళు భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మంగళవారం పట్టణ మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి ప్రత్యేక పూజలు ప్రారంభించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతు మన రాష్టంతో పటు కర్ణాటక ఇతర ప్రాంతాల నుంచి శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామి వార్లను దర్శించుకునేందుకు శివమాల ధరించిన శివస్వాములు. ఇతర భక్తులు పాదయాత్రగా వెళుతారు అలాంటి వారి కోసం పాండుస్వామి చాలా ఏళ్లుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినంధనీయమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాండుస్వామి భక్త బృందం సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీశైలదేవస్థానం వైద్యశాలకు మందులు విరాళం





**శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి 10, ప్రబాతవార్త :** శ్రీశైలదేవస్థానం ఆధ్వర్యంలో నడప బడుతున్న వైద్యశాలకు మంగళవారం నాడు తెలంగాణా రాష్టం హైదరబాద్ ముసాపేట్ వాస్తవ్యులు శ్రీశైలంగౌడ్ దంపతులు శ్రీశైలదేవస్థానం వైద్యశాలకు విరాళంగా పలురకాల మందులను అందజేసారు. ఈ సందర్బంగా దాతలు మాట్లుడుతూ ఈ ఔషదాల విలువ సుమారు రూ.1.32 లక్షలు వరకు ఉంటుందని తెలిపారు. కాగా ఈ ఔషధాలను దేవస్థానం వైద్యులకు, సిబ్బందికి దాతల తరుపున అన్నదానం మల్లికార్జున అందజేయడం జరిగింది. ఈ సందర్బంగా దాతలు మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే భక్తులకు తమ వంతుగా మందులను విరాళంగా అందించడం సంతోషంగా ఉందని తెలిపారు.

## టీబీ రహితగ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యం

**- గ్రామాల్లో సర్వే నిర్వహించాలి**



**పాములపాడు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** టీబీ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటి ఎంపీడివో తిరుపాలు, ఏవో సరళ, టీబీ సూపర్‌వైజర్లు మస్తానయ్య, రవికుమార్‌లు తెలిపారు. పాములపాడు ఎంపీడివో కార్యాలయం నందు టీబీ ముక్త భారత్ అభియాన్ 2.0 కార్యక్రమంలో భాగంగా ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పి ఆశా వర్కర్లకు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారికి సూచనలు చేశారు. గ్రామాల్లో అనుమానితులకు, అలా గ్రహాలు తీసుకునేవారికి, వృద్ధాశ్రమాల్లో టీబీ పరీక్షలు నిర్వహించాలని సూచనలు చేశారు. ఇదివరకు ఉన్నపాత పెషేంట్లకు సైతం పరిక్షలు నిర్వహించాలన్నారు. ఏవరికైనా టీబీ పాజిటివ్ వస్తే మొదటి దశలోనే చికిత్స అందించి టీబీ రహిత ఆంధ్రప్రదేశ్ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అందులో భాగంగా ఈ సర్వే కార్యక్రమం నిర్వహించాలని సూచనలు చేశారు. ఆరోగ్యపర్యవేక్షకులు మద్దయ్య, కమ్యూనిటి హెల్త్ అఫీసర్లు రేణుకదేవి, ప్రమిల, రత్నమ్మ, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## నక్కల దిన్నెలో రక్తదాన శిబిరం



**రుద్రవరం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నక్కలదిన్నె గ్రామంలో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని రుద్రవరం ఎస్ఐ జయప్ప మంగళవారం ప్రారంభించారు. అహోబిల లక్ష్మీనరసింహాస్వామి పార్వేట ఉత్సవాల్లో భాగంగా ఉత్సవమూర్తుల పల్లకీ మంగళవారం నక్కలదిన్నె గ్రామానికి చేరుకోవడంతో గ్రామ యువజన సంఘం అధ్వర్యంలో చత్రపతి శివాజీ, సేవాదల్ సహాకారంతో రక్తదాన శిబిరం ఏర్పాటుచేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎస్ఐ జయప్ప హాజరై శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర భంగా ఆయన మాట్లాడుతూ 30 మంది యువకులు ముందుకు వచ్చి రక్తదాన శిబిరాన్ని ఏర్పాటుచేయడం ఎంతో హార్షించదగ్గ విషయం అన్నారు. మూడు నెలలకు ఒకసారి యువకులు ముందుకు వచ్చి రక్తదానం చేయాలని వారు కోరారు. అనంతరం రక్తదానం చేసిన దాతలకు ధృవపత్రాలు అందించారు. సేకరించిన రక్తాన్ని నంద్యాల బ్లడ్ కేం ద్ర నిర్వాహకులు ప్రవీణ్‌కు అందజేసినట్లు వారు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆళ్లగడ్డ బ్లడ్ డోనర్స్ టీమ్ అధ్యక్షులు మహమ్మద్ ఉశేన్, మస్తాన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, లక్ష్మీరెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, సోముల నాగార్జున, రామతీర్థం గ్రామ యువకులు పాల్గొన్నారు.

## మోటార్ సైకిల్ చోరి

**మహానంది, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:** మహానంది మండలం బొల్లవరం గ్రామ మెట్ట వద్ద బైకు చోరి అయినట్లు బాధితుడు రమేష్ తెలిపారు. గత రెండు రోజుల క్రితం సొంత పనుల నిమిత్తం నంద్యాలకు వెళ్తు మెట్ట వద్ద బైకు వుంచి వెళ్లిన్నట్లు తెలిపారు. తిరిగి వచ్చే సరికి బైకు కనిపించలేదని తెలిపారు. అయితే నంద్యాల మండలం బిల్లలాపురం వెళ్లె రస్తాలో బైకు సంబంధించిన పత్రాలు పడేసినట్టు స్థానికుల నుండి సమాచారం రావాడంతో అక్కడి వెళ్లిపత్రాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు బాధితుడు తెలిపారు.

# భక్తిక్షేత్రమా.. దోపిడీ క్షేత్రమా..!?



**: శ్రీశైలం సత్రాలు కాసులకు అడ్డాగా మారాయా?**
**: గదికి రూ 4000నుండి రూ 5000వసూలటా?**

**నంద్యాల, ఫిబ్రవరి 10,ప్రభాతవార్తప్రతినిధి**

శ్రీశైలం క్షేత్రమంటే భక్తికి ప్రతిరూపము అక్కడికి వెళ్లితే తమ పాపాలకు ప్రాయచిత్తము వస్తుందనే నమ్మకముతోభక్తులు శివమాలవేసి 40 రోజుల పాటు ఎంతో భక్తిశ్రద్ధలతో నిష్టగా శివనామస్మరణ చేసి చివరకు స్వామి దర్శనమునకు వెళ్లి అక్కడ భక్తులకు స్వామి దర్శనము కలుగక భక్తులు ఎంతో మనోవేదనకు గురి కావల్సి వస్తుంది. ఇక్కడ ఉండే సత్రాలు (వసతి)గృహాలు భక్తులను అవసరాలు అసరాగా చేసుకుని కాసులకు అడ్డాగా మార్చారనే ఆరోపనలు వినస్తోన్నాయి. భక్తులకుస్వామి దర్శనము అలశ్యము ఒక వైపు జరుగుతుంటే భక్తులు వసతి గృమాలోకి వెళ్లిలే అక్కడ సత్రాలను కాసులకు అడ్డాగా మార్చారనే ఆరోపనలు వినస్తోన్నాయి సింగిల్ సత్రము రూ 4000 నుండి రూ 5000వరకు వసూలు చేస్తున్నారనే ఆరోపనలు దండీగావిన స్తోన్నాయి. శ్రీశైలం భక్తిక్షేత్రమా లేక? దోపిడీ క్షేత్రమా అంటు భక్తులు మండిపడుతున్నారెఉ. సోమవారము వారం దర్శనము వెళ్లి శివస్వాములపై అదికారులు లఠీ చార్జి చేయించడము శివస్వాములు దర్నా చేయడము ఇనుప కడ్డీలను తుంచి వేయము లాంటి చర్యలకు పాల్పడటము అంటే ఇక్కడ భక్తి కంటే కాసులకు ప్రాదాన్యత ఇస్తున్నాని అరోపనలు వినవస్తోన్నాయి. అత్యవసర పరిస్థితుల్లో వచ్చి భక్తుల అవకాశముగా చేసుకుని ఇప్పుడే సంపాదించుకునేది మీరు సత్రము తీసుకుంటే తీసుకోండి లేకుంటే లేదంతే అనే రీతిలో సిబ్బంది బెదిరింపులకు పాల్నడుతున్నట్లు సమాచారము.ప్రతి రోజు వేల రూపాయలు అక్రమంగా చేతులు మారుతున్నా సంబందిత అదికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే అరోపనలు ఉన్నాయి. ప్రపంచములోని శైవ క్షేత్రాల్లో ఒకటైన శ్రీశైలం క్షేత్రమును భక్తి క్షేత్రాము కాకుండా దోపిడి క్షేత్రముగా మార్చుతున్న వారిపై నిఘాఉంచి చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు

# భక్తులకు సౌకర్యాలను కల్పించడంలో కూటమి ప్రభుత్వం విఫలం

**- ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతోనే భక్తులపై దాడి**
**- ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి వసతులు కల్పించాలి**
**- మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి**



**మంత్రాలయం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త;** శ్రీశైలంలో భక్తులకు సౌకర్యాలను కల్పించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి ఆయన మీడియాతో ఫోన్‌లో ఆట్లాడారు. శివరాత్రి పండగను పురస్కరించుకుని శ్రీశైలం మల్లికార్జునస్వామి వారిని దర్శించుకునేందుకు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో శివమాల ధరించి ఇరుముడితో వస్తుంటారన్నారు. వీరికి అవసరమైన సౌకర్యాలను కల్పించడంలో అధికారులు ముందస్తు ప్రణాళిక లేకపోవడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో రద్దీ పెరిగి పోయిందన్నారు. దీంతో గంటల తరబడి క్యూ లైన్‌లో నిలిచి ఇబ్బంది పడ్డారని, ఈ క్రమంలో కొంతమంది శివస్వాములు బారికేడ్లు తొలగించి బయటకు రావడంతో సహనం కోల్పోయిన పోలీసులు ఏకంగా లాఠీచార్జి చేయడం చాలా దారుణమన్నారు. ఫారెస్టు అధికారులు, దేవస్థానం అధికారులు ముందుగానే చర్చించి ఈనెల 1వ తేదీ నుంచి శివస్వాములకు అనుమతి ఇచ్చి ఉంటే ఇలాంటి ఇబ్బందులు వచ్చేవి కాదన్నారు. టీటీడీ తరహాలో క్యూలైన్‌లో ఉండే భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేసి, క్యూలైన్‌లకు అనుగుణంగా తాత్కాలిక మరుగదుఒడ్లు ఏర్పాటు చేయడమేగాకుండా భక్తులు స్నానాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. లడ్డు, ప్రసాదం విషయాల్లో కూటమి నాయకులు వెంటనే ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# వైద్యుల నైతిక విలువలపై అవగాహన సదస్సు



**కర్నూలు హాస్పిటల్ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

వైద్యుల నైతిక విలువలపై నిర్వహించిన అవగాహన సదస్సులో అడిషనల్ డి.ఎం.ఈ మరియు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య వృత్తి కేవలం ఉద్యోగం కాదని, అది ఒక పవిత్రమైన సేవ అని అన్నారు. రోగి-వైద్యుడి మధ్య నమ్మకాన్ని కాపాడటం, రోగి వివరాలను రహస్యంగా ఉంచడం ప్రతి డాక్టర్ బాధ్యత అని స్పష్టం చేశారు. చికిత్స విధానాలను రోగులకు స్పష్టంగా వివరించి పారదర్శకంగా వ్యవహరించాలని సూచించారు. వైద్య శాస్త్రంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆధునిక వైద్య సేవలను పేదలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. చిట్టినరసమ్మ, ప్రొఫెసర్ మరియు హెచ్.ఓ.డి డాక్టర్ చింత ప్రభాకర్ రెడ్డి తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కరించడమే.. తన కర్తవ్యం

**: మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్**

డోన్ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త డోర్ అర్బన్ లో ప్రజా సమస్యల పరిష్కరించడమే తమ కర్తవమని డోర్ మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్ తెలిపారు మంగళవారం కమిషనర్ అట్ యువర్ డోర్ స్టెప్ అనే కార్యక్రమంతో పట్టణంలోని 16 వ వార్డు సచివాలయంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకుని వీధులలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలుపుతూ ఇంకేంటి సర్వే చేయించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధులలో ఉన్న డ్రైనేజీ సమస్యలను అప్పటికప్పుడే క్లీన్ చేపిస్తూ ప్రజల నుంచి సమస్యలు రాకుండా చూసుకోవాల్సి న బాధ్యత మున్సిపాలిటీ పైన ఉందని తెల మున్సిపాలిటీ తరఫున ఎటువంటి సమస్యలు వస్తే మాత్రం ద్యోగులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. వార్డు సచివాలయం ఉద్యోగి ఎవరు ఏ బాధ్యతలు నిర్వహిస్తారు అనే సమాచారాన్ని ప్రతి ఇంటి దగ్గర



పాంప్లెట్ రూపంలో అతికించి వార్డు లోని ప్రజలు నేరుగా సచివాలయం ఉద్యోగులకు సమస్యలు ఫోన్ ద్వారా తెలుపవచ్చని ఉద్యోగి రెస్పాన్స్ కానీ యెడల టోల్ ఫ్రీ నెంబర్ మరియు మున్సిపల్ కమిషనర్ నెంబర్ లను ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం మున్సిపల్ శానిటేషన్ సిబ్బందికి గ్లౌస్, బూట్లు, ఇతర వస్తువులను ఇచ్చారు.

# భక్తులు పోలీస్‌వారి సూచనలు పాటించాలి : ఎస్పి

**శ్రీశైలంప్రాజెక్టు,ఫిబ్రవరి10, ప్రబాతవార్త :**



మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు శ్రీశైలంకు తరలివచ్చే భక్తులు పోలీస్‌వారి సూచనలు పాటించాలని నంద్యాల జిల్లా ఎస్పి సునీల్ షెరాన్ తెలిపారు.భక్తులు దర్శనం నిమిత్తం వచ్చిన భక్తులు తొందరపడకుండా సంయమనం పాటిస్తూ దర్శనం చేసుకోని సురక్షితంగా గమ్యం చేరాలని భక్తులను కోరారు.భక్తుల రద్ధి ఎక్కువగా ఉండడంతో ఎటువంటి అల్లర్లుకు పాల్పపడకుండా శాంతి భద్రతలకు సహాకరించాలని తెలిపారు.

# రాజకీయ స్వార్థం కోసం.. ఎంతకైనా పాల్పడతారు



**కర్నూలు అర్బన్ ఫిబ్రవరి 10 ప్రబాతవార్త :**

తిరుమల లడ్డు హిందువుల మనోభావాలతో చంద్రబాబు నీచపు రాజకీయం చేస్తున్నారని విలేకరుల సమావేశంలో వైస్సార్సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎస్వీ మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టీటీడీ బోర్డు తిరస్కరించిన బోలే బాబా డైరీకి సంబందించిన కల్తీ నెయ్యి ట్యాంకర్లు మళ్ళీ దొడ్డి దారిన ఎలా తిరుమల చేరుకున్నాయి అని? అప్పుడు ప్రభుత్వం ఎవరిది ఉందో తెలుసుకోవాలని గుర్తు చేశారు.తిరుమల పవిత్ర తని చంద్రబాబు తన రాజకీయ స్వార్థం కోసం వైయస్ జగన్ మోహన్ రెడ్డి మీద ఉన్న కోపంతో హిందూ పవిత్ర తని దెబ్బ తీయడం చంద్రబాబుకి తగదని హితవు పలికారు. అప్పుడు జంతువుల కొవ్వు, పంది కొవ్వు, ఫిష్ ఆయిల్ అని ఇప్పుడు బాత్రూం ఫినాయిల్, అని దిగజారుడు మాటలు ఏదో పేపర్లో వచ్చింది అని ఒక ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్న మీరు అనడం హిందువుల మనోభావాలతో ఆటలు ఆటలాడటం సరికాదు అన్నారు.నిజంగా కల్తీ జరిగితే ప్రధాన మంత్రి, కేంద్ర బీజేపీ, దేశ హిందూ సంఘాల పెద్దలు ఎవరూ చెప్పడం లేదు. ఒక్క టీడీపీ, పవన్ కళ్యాణ్ లాంటి వాళ్ళు, వాళ్ళ రాజకీయ స్వార్థం కోసం హిందువుల మనోభావాలతో చంద్రబాబు మీకు ఈ వయసులో తగదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# గంజహళ్లి ఉరుసులో భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

**- పలు శాఖల అధికారుల సమావేశం**

**గోనెగండ్ల, ఫిబ్రవరి,10,ప్రభాతవార్త :** గంజహళ్లిలో వెలసిన మహత్మ బడేసాహెబ్ స్వామి వారి ఉరుసు సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సీఐ చంద్రబాబు, ఎంపీడీవో మణిమంజరి పలు శాఖల అధికారులను కోరారు. ఈనెల 22,23,24న జరుగుతున్న స్వామి వారు ఉరుసు ఏర్పాట్లుకు గాను మంగళవారం పలు శాఖల అధికారులు గంజహళ్లి దర్గా ధర్మకర్త ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.ఉరుసు సందర్భంగా తాగునీరు,పారిశుద్ధ్యం,వీది దీపాల సమస్యలు లేకుండా చూడాలి అందుకు కావలసిన ముందుస్తు జాగ్రత్తలుపై అధికారులు మాట్లాడారు.సీఐ చంద్రబాబు దర్గాను,అన్నదాన సత్రంను భక్తులు ఉండేందుకు నిర్మించిన ప్రాంతంను పరిశీలించారు. సమస్యలపై చర్చించారు.ముందుస్తు చర్యలు



తీసుకోవాలని గ్రామాధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ సుధాకర్‌రావు, మండల టీడీపీ కాన్వీనర్ తిరుపతయ్యనాయుడు,దర్గా ధర్మకర్త కుబేర్‌రెడ్డి,ఫీఠాధిపతి పూలభాషా,గోనెగండ్ల మేజర్ సర్పంచ్ హైమావతి,టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు రమేష్‌నాయుడు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# గోకులం షెడ్లతో రైతులకు ప్రయోజనం -ఎమ్మెల్యే



**మిడుతూరు,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:**

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతుల పశువుల అభివృద్ధి కోసం చేపట్టిన గోకులం షెడ్లతో రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వీపనగండ్ల గ్రామంలో శ్రీలక్షిఈమ్మచెన్నకేశవ స్వామి ఆలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొని నూతనంగా రూ.4లక్షలతో రెండు మినీ గోకులం షెడ్లను కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం పాడి పశువుల అభివృద్ధి కోసం రాయితీ కింద గోకులం షెడ్లను పశుగ్రాసాన్ని సైతం అంధిస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మండల టిడిపి కన్వీనర్ మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, మిడుతూరు మండల టిడిపి కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి, స్తానిక నాయకులు మనోహర్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదోని జిల్లా జగన్ తోనే సాధ్యం -ఎమ్మెల్యే

**- ఆదోని జిల్లా కు మద్దతు ఇచ్చిన పార్టీలకే జేఏసీ మద్దతు**
**- ఆలూరులో రిలే దీక్షలు విరమణ**

**ఆలూరు,ఫిబ్రబరి 10,ప్రభాతవార్త:** ఆదోని జిల్లాగా ఏర్పడాలంటే జగన్ తోనే సాధ్యమవుతుందని ఆలూరు ఎమ్మెల్యే బూషినే విరుపాక్షి అన్నారు. మంగళవారం జేఏసీ ఆధ్వర్యంలో 61 రోజులుగా ఆదోని జిల్లా సాధన కోసం నిర్వహిస్తున్న రిలే దీక్షల విరమణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతు ఎమ్మిగనూరు మండలం కలగొట్ల గ్రామానికి వచ్చిన సి.ఎం.చంద్రబాబునాయుడును కలిసి ఆదోని జిల్లా ఏర్పాటు కోసం వినతి పత్రం ఇస్తామని కోరినప్పటికి పోలీసులు వారిని కలువనివ్వకుండా అరెస్టు చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. ఆదోని జిల్లా కావాలని సభలో దివ్యాంగుడు వెంకటేష్ జెండా చూపిస్తే సి.యం.స్థాయిలో ఉన్న చంద్రబాబు సీరియస్‌గా బెదిరించడం సరికాదన్నారు. పోలీసులు ఏకపక్షంగా వ్యవహారించడం చూస్తే ఎల్లకాలం చంద్రబాబు సి.ఎం.గా ఉంటారనే భావనలో ఉన్నట్లు కనిపిస్తుందన్నారు. ఆదోనిపి జిల్లా సాధన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వద్దకు జేఏసీ నాయకులను తీసుకెళ్ళి మద్దతు ఇచ్చేలా జిల్లాలోని వైసిపి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలను, ముఖ్య నేతలను కలిసి కోరుతామన్నారు. జేఏసీ నాయకులు మాట్లాడుతు ఆదోని జిల్లా సాధన కోసం మద్దతు ఇచ్చే పార్టీలకు మద్దతు ఇస్తామని వారు తెలిపారు. సి.ఎం.సభలో ఆదోని జిల్లా కోసం లేవనెత్తిన కమతం వెంకటేష్‌ను సన్మానించారు. అనంతరం రిలే దీక్షలను జేఏసీ నాయకులు విరమించారు.



# మహిళల ఆర్థికాభివృద్ధికి రుణాలు పంపిణీ

**- శిల్పా సహకార బ్యాంకు ఛైర్ పర్సన్ నాగిని రవిసింగారెడ్డి**



**నంద్యాల, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త ప్రతినిధిః**

నంద్యాల పట్టణంలోని శిల్పాసేవా సమితి నందు వడ్డీలేని రుణాల పంపిణి కార్య క్రమం మంగళవారం నంద్యాల నియోజకవర్గలోని 140 మంది మహిళలకు రూ.23 లక్షల రుణాలు పంపిణి చేయడం మహిళలకు ఒకేసారి ఆర్థికప్రయోజనం చేకూరనుంది. నాగిని రవిసింగారెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా గెలుపోటము లను సమానంగా మహిళలకు రుణాలు పంపిణి చేయడం జరుగు తుందని మహిళలకు తమ వ్యాపార కార్యకలాపాలను విస్తరించు కోవడానికి ఆర్థికంగా స్థిరపడ్డానికి ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఈవిధంగా ఎక్కువ వడ్డీభారం లేకుండా రుణాలు అందించడం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని మహిళా సాధికారతకు బలమైన మద్దతు లభించినట్లు అవుతుంది. ఈకార్యక్రమం ద్వారా నంద్యాల నియోజకవర్గ మహిళలకు కొత్త ఉత్సాహం లభించి ఆర్థికప్రగతివైపు పయనించడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. ఈకార్యక్రమంలో బ్యాంకు డైరెక్టర్ పూర్ణమ్మ, మేనేజర్ హరిలీలా, సేవాసమితి సభ్యులు లక్ష్మీనారాయణ, సహాదేవుడు,సిబ్బంది మహిళలు పాల్గొన్నారు.

# వందశాతం ఉత్తీర్ణత సాధించే లక్ష్యంగా పనిచేయాలి

**- 30 రోజులు ప్రత్యేక రెసిడెన్సియల్ క్యాంపుకు విద్యార్థులు**

**గోనెగండ్ల,ఫిబ్రవరి,10,ప్రభాతవార్త :**

జిల్లాలో ఈ విద్యాసంవత్సరం పదవ తరగతి పరీక్షలలో అన్ని పాఠశాలలో విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి సుధాకర్ కోరారు.మంగళవారం డీఈవో గోనెగండ్లలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి చదువులో వెనక బడిన విద్యార్థుల కోసం 30 రోజుల ప్రత్యేక రెసిడెన్సియల్ క్యాంప్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.ఈ ఏడాది మండలంలో ఎంత మంది పదవ తరగతిలో చదువుతున్న విద్యార్థులు ఉన్నారని ఎంఈవోను అడిగి తెలుసుకున్నారు.అలాగే గోనెగండ్ల ఉన్నత పాఠశాలలో ఎంత మంది పదవ తరగతి చదువుతున్నారని అడిగి తెలుసుకున్నారు.అలాగే మండలంలో చదువులో వెనక బడిన విద్యార్థులు ఎంత మంది ఉన్నారని ఆరా తీశారు.పదవ తరగతిలో సీ గ్రేడ్ విద్యార్థులు,లాంగ్ ఆబ్సెంట్ ఆయిన విద్యార్థులు,ఇంటి దగ్గర సరైన వపతులు లేకుండా తల్లిదండ్రుల సహకారం లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థుల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా 30 రోజుల రెసిడెన్సియల్ క్యాంప్‌ను ఏర్పాటు చేసినట్లు డీఈవో తెలిపారు.డీఈవో విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు సూచనలు సలహాలు అందజేశారు.బాలురను ఆదోని బీసీ హస్టల్ రెసిడెన్సీయల్ క్యాంప్‌కు,బాలికలను గోనెగండ్ల కేజీబీవీ పాఠశాలలోని రెసిడెన్సీయల్ క్యాంప్‌లో చేర్చనున్నట్లు ఆయన తెలిపారు.ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో ఎంఈవోలు రామాంజినేయులు, నీలకంఠప్ప, పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# నంద్యాల మున్సిపల్ 102కోట్ల.. భారీ బడ్జెట్





**ఆమోదము తెలిసిన సభ**

**నంద్యాల, ఫిబ్రవరి 10,ప్రభాతవార్తప్రతినిధి**

నంద్యాల మున్సిపల్ బడ్జెట్ అమోదము చేస్తు అమో 102కోట్ల అంటు అందరు నోరు వెల్లబేసి మంత్రి ఉన్నాడు కాదా తెస్తారంటు సభ అమోదము తెలిపింది.మంగళవారము నంద్యాల మున్సపల్ కార్యాలయంలో ఛైర్మన్ మాబున్నీసా అద్యక్షతన బడ్జెట్ సమావేశాలు ఉదయం 11గంటలకు నిర్వహించారు.ఇందులో సభ అరంభము కాగనే బడ్జెట్ ప్రతులను కౌన్సిల్ సభ్యులకు అందించారు.దీనితో సభ్యులు ఒక్కసారిగా నోరు వెళ్లగక్కాల్సిన పని అయింది.అనంతరము తేరుకుని సభాకార్యక్రమాల్లో లీలమైనారు. ఈసందర్భముగా నంద్యాల అబివృద్ధికి రాష్ట్రన్యాయముస్లీంమైనార్టి శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ కట్టుబడి ఉన్నాడని అయన వచ్చే మూడు నెలల్లో నంద్యాల మున్సపాల్టికి రూ 100కోట్లు స్పెషల్ గ్రాంటు కింద తీసుకునివస్తున్నట్లు బడ్జెట్ సమావేశములో పేర్కొనడము విశేషము మున్సపల్ బడ్జెట్ కనీవినిఎరుగని రీతిలో మొత్తం రూ 102 రోట్లతో ప్రవేషపెట్టారు. రానున్న కాంలో నంద్యాల అబివృద్ధి పయనంలో ముందుకు సాగనుంది. ప్రదానంగా రెవెన్యు ,టౌన్‌ప్లానింగ్ అదికారులకీషితోనే సాదించామని వారికి అబినందనలు చెప్పారు. రెవెన్యు వసూళ్లఓ రెవెన్యు ఇంస్పెక్టర్ల అంకితబావముతో వసూళ్లుచేయడముతో నంద్యాల మున్సపాల్టికి మంచిపేరు తీసుకోచ్చారని పొగిడారు.భవిషత్తులో మంచి ప్రణాళికతో రెవెన్యు అదికారులకు ప్రజలకు సహకరించాలని కోరారు. ప్రజలు బకాయిలు సకాలంలో చెల్లిస్తే అబివృద్ధి పరుగులు పెడుతుందని పేర్కొన్నారు. బడ్జెట్‌ను అందరు అమోదించారు.

# టాలెంట్ టెస్టులో ప్రతిభచాటిన విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే

**వెలుగోడు,ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:**



టాలెంట్ టెస్టు పోటీలో ప్రతిభ చాటిన వేల్పనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులను శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజ శేఖర్‌రెడ్డి అభినంధించి సన్మానించారు. మంగళ వారం జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాటా్లడుతు ఇదే స్ఫూర్థితో పబ్లిక్ పరీక్షల్లో కూడా ర్యాంకులు సాధించాలని తెలిపారు. ఉపాధ్యాయులు తమ వంతు భాధ్యతగా విద్యార్థులు మంచి మార్కులు సాధించేలా శిక్షణ ఇవ్వాలన్నారు. వెలుగోడు పట్టణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత శనివారం మండల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్నటువంటి 10వ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు మండల ఎడ్యుకేషనల్ డెవల్మెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్టు నిర్వహించారు. ఇందులో వేల్పనూరు జిల్లా పరిషత్ పాఠశాల చెందిన కె.పవన్‌కుమార్ 72 మార్కులతో మొదటి స్థానం, పి.పవన్‌కుమార్ 65 మార్కులతో తృతీయ స్తానం సాధించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం వెంకటరమణాచారి, ఉపాధ్యాయులు రవిశంకర్ శర్మ, శేషయ్య, అన్నం పార్థసారధిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.